ఈనాడు
THE LARGEST CIRCULATED DAILY IN ANDHRA PRADESH

శనివారం 23 సెప్టెంబరు 2006

ఈనాడు కర్ణాటక

# ధూమపానం వదులుకోవటానికి సాయం

బెంగుళూరు, సెప్టెంబరు 22 (న్యూస్‌టుడే): ధూమపాన వ్యసనాన్ని వదిలించుకోవాలని ఆశించేవారికి ఆశ్వాసన్ లైఫ్ ఎన్‌హాన్స్‌మెంట్ సర్వీస్ సంస్థ సహకారాన్ని అందించనుంది. మానసిక, శారీరిక సమతౌల్యం సరిగా లేని వ్యక్తులు ఎక్కువగా కాఫీ, తేనీరు, మద్యం, మత్తుపదార్థాలు, సిగరెట్లను సేవిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి మైథిలి తెలిపారు.

ధూమపానం ద్వార శరీరంలో పేరుకుపోయిన విషపదార్థాలను తొలగించటంతో పాటు కౌన్సిలింగ్ ద్వారా బాధితులకు సహకారం అందించనున్నట్లు చెప్పారు. శనివారం నుంచి కౌన్సిలింగ్‌లను కొనసాగిస్తామన్నారు. వీటికి సంబంధించిన అదనపు సమాచారం కోసం 23633077 అనే నంబరులో సంప్రదించాల్సిందిగా ఆమె కోరారు.